# నీ కన్నులను మూయుము

మనమందరము పాపము మూలముగా ఇంకను సంభవించు కష్టము, దుఃఖము, నీచత్వము మరియు విచారము అనే దృశ్యములకు ఓ క్షణం మన కన్నులను మూసికొని, మన మనోదృశ్యము ఎదుట పరిపూర్ణమైన భూమియొక్క మహిమను చిత్రీకరించుకొందము. పాపపు మరక ఒక్కటి కూడా పరిపూర్ణమైన సమాజము యొక్క శాంతిని స్నేహమును చెరపదు. ఒక్క చేదైన తలంపు ఒక్క ప్రేమలేని చూపు లేదా మాట కూడా చెరపదు. ప్రతి హృదయమునుండి పుట్టు ప్రేమ, ప్రతి ఇతర హృదయమునుండి అదే విధమైన జవాబును పొందును మరియు ప్రతి క్రియలోను కనికరము కనబడును. అక్కడ ఇంక వ్యాధి ఉండదు. ఒక్క నొప్పి లేదా బాధ లేదా ఏ విధమైన కుళ్ళిపోవుట అనునది ఉండదు. వాటిని గూర్చిన భయము కూడా ఉండదు. తరమైన ఆరోగ్యమును, అందమైన మానవ రూపమును, మరియు మీరు ఇంతవరకు చూడని లక్షణములను గూర్చి చిత్రీకరించుకొని ఆలోచించుకొందుము, ఇంకను పరిపూర్ణమైన మానవత్వము సౌందర్యమును అధికమించునని తెలుసుకొందుము. అంతరంగములోని పరిశుద్ధత, మరియు మానశికమైన నైతికమైన పరిపూర్ణత ప్రతి ప్రకాశమైన ముఖభావమును ముద్రవేసి మహిమపరచును. భూమిపైని సమాజము ఈ విధముగా నుండును. బంధువులను లేదా స్నేహితులను పోగొట్టుకొని విలపించుచున్నవారు పునరుర్థాన కార్యము పూర్తియైనదని తెలిసికొనినప్పుడు వారి ప్రతి బాష్పబిందువు తుడిచివేయబడును. (ప్రకటన 1:4)

**A 191; R 612:6**